# 'కడియం' గెలుపు కోసం కృషి చేయాలి

కోనాయిచలంలో బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

- బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జిలు
- గ్రామాల్లో బూత్ కమిటీ సమావేశాలు

జఫర్‌గఢ్, అక్టోబర్ 19 : 'కడియం' గెలుపు కోసం కృషి చేయాలని బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జిలు సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ బూత్ కమిటీల సమావేశాలు నిర్వహించారు. మండలంలోని కోనాయిచలం, తిడుగు, సాగరం గ్రామాల్లో నిర్వహించిన సమావేశాలకు క్లస్టర్ ఇన్‌చార్జిలు రాజేశ్‌నాయక్, కుల్లా మోహన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లోని ప్రతి ఇంటికీ అందాయని గ్రామస్తులకు అవగాహన కలిగించాలని సూచించారు. ఓటమి భయంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

## కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలి

రఘునాథపల్లి, అక్టోబర్ 19: బీఆర్ఎస్‌ను గెలిపించుకొని ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేస్తామని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ కన్వీనర్ కనకం రమేశ్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని ఎస్సీ, ఎస్టీ ఉపకులాలు అంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కో-ఆర్డినేటర్ మద రమేష్, గడ్డమీది వెంకటస్వామి, సైదులు, తాటికాయల బాబు, చింత జోసఫ్, ముక్క పరశురాములు, అల్లిబిల్లి నర్సయ్య, గంధమల్ల నర్సింగరావు, సాయిలు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు

లింగాలఘనపురం, అక్టోబర్ 19 : సద్దుల బతుకమ్మ వేడుకల కోసం మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, కార్యదర్శులు, కారోబార్లు ఏర్పాట్లు చేయిస్తున్నారు. గ్రామాల్లోని చెరువుల దగ్గర విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. లింగాలఘనపురంలో సర్పంచ్ సాదం విజయామనోహర్, ఉప సర్పంచ్ కేమిడి కవితా వెంకటేశ్, ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కారోబార్ బోయిని సురేశ్‌కుమార్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న స్పోర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ సభ్యులు

## ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 19: సద్దుల బతుకమ్మ సందర్భంగా ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందించనున్నట్లు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ అధ్యక్షుడు అక్కనపల్లి అంజయ్య తెలిపారు. గురువారం మా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొనే మహిళలకు బహుమతులు అందిస్తామన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ చెరువు కట్టపై సద్దుల రోజు పెద్దగా పేర్చిన, ఆకర్షణీయంగా ఉన్న 20 బతుకమ్మలను ఎంపిక చేసి అక్కడే షీల్డు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ కన్వీనర్ పెసరు సారయ్య, కల్చరల్ కన్వీనర్ ఉబ్బని మల్లేశం, ఉపాధ్యక్షుడు గోలి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి అంబటి కిషన్ రాజు, కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ గట్టు రమేశ్, కోశాధికారి గన్ను కార్తీక్, గౌరవ సలహాదారుడు యంజాల ప్రభాకర్ పాల్గొన్నారు.

## విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

### డీఎంహెచ్‌వో సుగుణాకర్‌రాజు

జఫర్‌గఢ్, అక్టోబర్ 19 : ప్రభుత్వ దవాఖానల్లో వైద్యులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో సుగుణాకర్‌రాజు హెచ్చరించారు. జఫర్‌గఢ్‌లోని సీహెచ్‌సీని గురువారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఔట్ పేషంట్ల వివరాలు, మందుల పంపిణీ వివరాల రికార్డులను పరిశీలించారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన డాక్టర్లు మనోహర్, సంగీత, శోభకు మెమోలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు విధులను నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ఆసుపత్రికి రాకుంటే అధికారుల అనుమతి తీసుకోవాలని, సెలవు పత్రాలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి రాజు, విష్ణు, వైద్య సిబ్బంది ఉన్నారు.

సీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో సుగుణాకర్‌రాజు

కూనూరులో అన్నదానం చేస్తున్న మిత్ర బృందం సభ్యులు

## స్కందమాత అలంకరణలో అమ్మవారు

జఫర్‌గఢ్, అక్టోబర్ 19 : మండలంలోని తమ్మడపల్లి(జీ), కూనూరు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం అమ్మవారిని స్కందమాత అలంకరణలో పూజించారు. దుర్గామాత ఆలయంలో ఉత్సవాల నిర్వాహకులు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అన్నం బ్రహ్మారెడ్డి కుటుంబ సభ్యులు, భక్తులతో కలిసి అర్చకులు ఎల్లబంట్ల శశిధర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని కూనూరులో బాల్యమిత్ర బృందం సభ్యులు, దేవీ మాలధారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. బాల్య మిత్ర బృందం సభ్యులు అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

రఘునాథపల్లి, అక్టోబర్ 19 : రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ముదిరాజ్‌లు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు నీల ఆగయ్య అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎదిగేందుకు ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తున్నారన్నారు. అలాగే చేపల విక్రయానికి టాటా ఏస్‌లు, మోపెడ్‌లు అందించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నీల ఆగయ్య, ఉపాధ్యక్షులుగా మొగిలి భిక్షపతి, పండుగ చందర్, ముప్పి డి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గూడెల్లి సురేశ్, ప్రధాన కార్యదర్శిగా మడికంటి మధు, కార్యదర్శులుగా శాగరాజు, చెన్నబోయిన వెంకట్, రాజు, ప్రచార కార్యదర్శిగా కూరాకుల మధు, కోశాధికారిగా చిన్నబోయిన రాంప్రసాద్, ఎలాబోయిన వెంకటేశ్, డైరెక్టర్లుగా నీల యాదగిరి, మారబోయిన రవి, కొంరయ్య, దాసరి కృష్ణమూర్తి, తిరుమల్, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు

## బీఆర్ఎస్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు

చిల్పూరు, అక్టోబర్ 19 : బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు సూచించారు. మండలంలోని కృష్ణాజీగూడెం, ఫతేపూర్, గార్లగడ్డతండా గ్రామాల్లో గురువారం చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు గ్రామ అధ్యక్షుడు వెన్నం మాధవరెడ్డి, జక్కుల రాజయ్య, గాలి ప్రవీణ్‌కుమార్, భూక్యా తిరుపతి, గుగులోతు భిక్ష బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రావు మాట్లాడారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు అనుగుణంగా మ్యానిఫెస్టోను విడుదల చేశారన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికే సాధ్యమన్నారు. అందుకే కారు గుర్తుకే ఓటు వేసి కడియం శ్రీహరిని లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే క్లస్టర్ మల్కాపూర్, కొండపూర్‌లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ పోలెపల్లి రంజిత్ రెడ్డి సమావేశాలు నిర్వహించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అంజలిదేవీ రవీందర్‌రెడ్డి, రూప్లానాయక్, కొంగరి రవి, రజితా రవీందర్, తులసి, సాదం నర్సింహులు, ఐల్లమ్మా ఎల్లయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య, మాజీ సర్పంచ్‌లు పేరాల సుధాకర్, వెంకటయ్య, చేరాలు, నాయకులు వెంకటేశ్వర్లు, రమేశ్‌నాయక్, సంజీవ, భిక్షపతి, బొట్టు చేరాలు, జీడి ఆనందం, అనిల్ పాల్ పాల్గొన్నారు.

కృష్ణాజీగూడెంలో బూత్ కమిటీ సభ్యులతో శ్రీధర్‌రావు

# బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- తండాలను అభివృద్ధి చేసుకుందాం
- జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి
- డీకేతండాలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

లింగాలఘనపురం, అక్టోబర్ 19 : స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి కోరారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. మండలంలోని డీకే తండాలో గురువారం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. కుందారం నుంచి తండా వరకూ బీటీ రోడ్డును మంజూరు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో నేలపోగుల నుంచి తండా వరకూ బీటీ రోడ్డు నిర్మాణం జరుగుతుందని, ప్రతిపాదనలు పంపించినట్లు వెల్లడించారు. కడియం శ్రీహరి సహకారంతో ఎస్టీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో తండాను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యకర్తలు అహర్నిశలు శ్రమించి కడియంను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా అందించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు దూసరి గణపతి, ఋషిగంపల ఆంజనేయులు, కరుణాకర్ రెడ్డి, ఎండీ ఖలీల్, రాంచందర్, ఆగరాజు, గోపాల్‌దాస్ ఉపేందర్, అంతగల్ల రాంచందర్, బైరు యాకన్న, వట్టిపెల్లి సంపత్, కొత్తకొండ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



డీకే తండాలో మాట్లాడుతున్న జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి